క్లుప్తంగా

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు



సిమెంట్‌నగర్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

బేతంచెర్ల: మండలంలోని ఆయా చర్చిల్లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం క్రైస్తవ సోదరుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సిమెంట్‌నగర్ గ్రామంలోని తెలుగు బాపిస్టు చర్చిలో పాస్టర్ రెవరెండ్ సంపత్ కుమార్ సంఘం పెద్దలు జోసఫ్, యాకోబ్, యోబ్, జీవయ్య, నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. సీఎస్ఐ చర్చిలో ఫాదర్ రంజిత్ కుమార్, సంఘ పెద్దలు డేవిడ్ రాజు, స్వాములు, సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అయ్యప్పస్వామి గ్రామోత్సవం

కొలిమిగుండ్ల: నూతన సంవత్సరం సందర్భంగా కనకాద్రిపల్లెలో ఆదివారం అయ్యప్ప స్వాముల బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలోని అయ్యప్పస్వామి ఆలయంలో స్వామికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేపట్టారు. సాయంత్రం ప్రత్యేక పల్లకీలో అందంగా అలంకరించిన స్వామి ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలు, అయ్యప్ప భక్తుల కీర్తనల మధ్య గ్రామోత్సవం సాగింది.

వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళలు

కోవెలకుంట్ల: మండలంలోని ఆయా ఫీడర్ల పరిధిలో సోమవారం నుంచి వ్యవసాయ రంగానికి పగటి వేళల్లో తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ రామసుబ్రమణ్యం చెప్పారు. కోవెలకుంట్ల, గుళ్లదూర్తి, కలుగొట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో ఆయా ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా వేళలను తెలియజేశారు. జోళదరాశి, భీమునిపాడు, అమడాల, గుంజలపాడు, గుళ్లదూర్తి, పొట్టిపాడు, హరివరం, కొత్తపల్లె, అల్లూరు, రేవనూరు, కలుగొట్ల, కొప్పెర్ల ఫీడర్ల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు.

ఐకమత్యంతోనే సమస్యల పరిష్కారం

డోన్ టౌన్: అందరూ ఐక మత్యంగా పోరాటాలు చేసేనప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని డోన్ జ్యూవలరీ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు ఆచారి, ఉపాధ్యక్షుడు శివకృష్ణాచారి అన్నారు. స్థానిక కోర్టు రోడ్డులోని కార్యాలయంలో ఆదివారం స్వర్ణకారుల సమావేశం నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగరాజు ఆచారి, ఉపాధ్యక్షులుగా శివకృష్ణాచారి, ప్రధాన కార్యదర్శిగా భ్రరిది బాషా, కార్యదర్శిగా బ్రహ్మం, కోశాధికారిగా శ్రీనివాసుల ఆచారితో పాటు కమిటీ సభ్యులను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాఘవ, సరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

టెక్ 'సాయం'



డ్రోన్‌తో పత్తిపైరులో క్రిమిసంహారక మందు పిచికారీ చేస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: మారుతున్న కాలానికనుగుణంగా రైతులు సాంకేతికతవైపు పయనిస్తున్నారు. విత్తనం వేసినప్పటి నుంచి దిగుబడులు చేతికందే వరకు అనేక యంత్రాలను వినియోగిస్తూ ఆధునిక వ్యవసాయం చేస్తున్నారు. కొన్ని నెలల క్రితం నుంచి క్రిమి సంహారక మందు పిచికారీకి డ్రోన్లు అందుబాటులోకి రావడంతో వాటివైపు మొగ్గుచూపుతున్నారు. ఆదివారం కోవెలకుంట్ల పట్టణ శివారులో సాగైన పత్తిపంటలో ఓ రైతు డ్రోన్‌సాయంతో మందు పిచికారీ చేయించాడు.

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు



మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

డోన్ : రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు స్వగృహానికి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు వందలాదిగా తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగృహంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, వైస్ ఎంపీపీ ఎర్రిస్వామిలను వివిధ గ్రామాల ప్రజలు ఘనంగా పూలమాలలతో సత్కరించారు.



ఎంపీపీ, జెడ్పీటీసీలను సత్కరిస్తున్న దృశ్యం

అవ్వాతాతలకు 'నూతన' కానుక

- పింఛన్ల పెంపుతో లబ్ధిదారుల్లో ఆనందహేల
- తెల్లవారకముందే నగదు అందజేసిన వలంటీర్లు
- బనగానపల్లె మండలంలో తొలిరోజు 89 శాతం పంపిణీ



వెంకటాపురంలో లబ్ధిదారుడికి పింఛన్ అందజేస్తున్న వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శ్రీనివాసరెడ్డి



కోవెలకుంట్లలో దూదేకుల ఉసేనమ్మకు పింఛన్ అందజేస్తున్న గ్రామ వలంటీర్ వెంకటలక్ష్మి

కోవెలకుంట్ల:పింఛన్‌దారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతన సంవత్సర కానుక అందజేశారు. ఇప్పటి వరకు అందుతున్న రూ.2,500కు అదనంగా రూ.250 కలిపి రూ. 2,750కి పింఛన్ మొత్తాన్ని పెంచడంతో అవ్వాతాతలు, అక్కాచెల్లెమ్మ, అన్నదమ్ముల మోములో ఆనందం వెల్లివిరుస్తోంది. 'వైఎస్సార్ పింఛన్ కానుక' పథకం ద్వారా లబ్ధిదాలకు జనవరి నెల పింఛన్లు ఠంచన్‌గా అందాయి. కోవెలకుంట్ల, సంజామల మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఆదివారం తెల్లారక ముందే వలంటీర్లు పింఛన్ల పంపిణీ చేపట్టారు. కోవెలకుంట్ల మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లోని 12 గ్రామ సచివాలయాల పరిధిలో ఈ నెలకు సంబంధించి 5,948 వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ, చేనేత, తదితర పింఛన్లు ఉన్నాయి. తొలిరోజున ఆయా గ్రామ వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లవద్దకు వెళ్లి 4,837మందికి నగదు అందజేసి 81శాతం పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపీడీఓ మహబూబ్ దౌలా తెలిపారు. అలాగే సంజామల మండలంలో 11 గ్రామ సచివాలయాల పరిధిలో 5,207 మందికి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా తొలిరోజు 80 శాతం మందికి అందజేసినట్లుఇన్‌చార్జ్ ఎంపీడీఓ విజయ్‌కుమార్‌రెడ్డితెలిపారు.

పేదల ఇళ్లలో ఆనందం

బనగానపల్లెరూరల్: నూతన సంవత్సరం ప్రారంభం మొదటి రోజైన ఆదివారం రోజే తెల్లవారు జాము నుంచే వలంటీర్లు ఆయా గ్రామాల్లోని లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ ప్రారంభించారు.ఈ నెల నుంచి ప్రభుత్వం పింఛన్ మొత్తం రూ.2500 నుంచి రూ. 2750లకు పెంచి లబ్ధిదారులకు అందజేస్తుండడంతో వారి కళ్లలో ఆనందం నెలకొంది. మండలంలో కొత్తవాటితో కలిపి మొత్తం 12,411మంది లబ్ధిదారులకు సంబంధించి రూ.3.43 కోట్లు మంజూరయ్యాయి. పలు గ్రామాల్లో ఆయా గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు,సర్పంచ్, ఎంపీటీసీ సభ్యుల చేతుల మీదుగా వలంటీర్లతో కలిసి సుమారు 89 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ పూర్తిచేసి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచినట్లు ఎంపీడీఓ శివరామయ్య తెలిపారు.

తెల్లవారు జామునే పంపిణీ

కొలిమిగుండ్ల: పాదయాత్రలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ సొమ్ము పెంచుకుంటూ పోతామని చెప్పిన విధంగానే జనవరి నుంచి రూ.2500 నుంచి రూ.2750 అందజేశారు. ఆదివారం గ్రామాల్లో వలంటీర్లు తెల్లవారు జామున నుంచే పంపిణీ ప్రక్రియ ప్రారంభించారు. కొత్త సంవత్సరంలో ఉదయాన్నే తలుపు తట్టి పెంచిన పింఛన్ సొమ్ము ఇవ్వడంతో వృద్ధుల ముఖాల్లో కొత్త కాంతులు కనిపించాయి. పంపిణీ సమయంలో ఎక్కడా జాప్యం జరగరాదనే ఉద్దేశంతో ప్రభుత్వం బ్యాంక్‌ల ద్వారా రూ.500, రూ.200, రూ.50 నోట్లను అందజేయడంతో వలంటీర్లు చకచక పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 6,998 పింఛన్‌లు ఉండగా మొదటి రోజే 75 శాతంకు పైగానే పంపిణీ చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

బేతంచెర్ల: అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దక్కిందని గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు, గూటుపల్లె సర్పంచ్ శ్రీరాములు అన్నారు. ఆదివారం ఆయా గ్రామాల్లో కొత్తగా ఫించన్లు మంజూరైన లబ్ధిదారులతో పాటు ఈనెల పెరిగిన ఫించన్ నగదు ఒక్కొక్కరికి రూ.2750 నగదును లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని గ్రామాలకు 204, నగర పంచాయతీ పరిధిలో 161 ఫించన్లు కొత్తగా మంజూరైనట్లు ఎంపీడీఓ వెంగన్న తెలిపారు.

ఠంచన్‌గా పింఛన్

డోన్ : పెంచిన మొత్తంతో వైఎస్సార్ పింఛన్ కానుకకు అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమం నూతన సంవత్సరం ఆరంభంలో వేడుకగా సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో వేకువజాముననే పింఛన్‌లు పొందే లబ్ధిదారుల ఇళ్లవద్దకు చేరుకొని ఎప్పటిలాగే ఠంచన్‌గా పింఛన్‌ను అందజేశారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గతంలో ఇస్తున్న రూ.2,500 పింఛన్‌కు అదనంగా మరో రూ.250 పెంచి రూ.2,750 ఇవ్వడంతో లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం తొణికిసలాడింది. డోన్ టౌన్: పట్టణంలో కొత్త పింఛన్లతో పాటు పాత లబ్ధిదారులకు పెరిగిన పింఛన్‌ను ఆదివారం ప్రభుత్వం పంపిణీ చేసింది. వేకువ జామునే పట్టణంలోని 16 సచివాలయాల పరిధిలోని వలంటీర్లు, సచివాలయ అధికారులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెరిగిన రూ.250తో కలిపి మొత్తం రూ.2,750 నగదును లబ్ధిదారులకు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.గతంలో పట్టణ వ్యాప్తంగా 5,404 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ పింఛన్లు అందజేస్తుండగా ఈ నెలలో అదనంగా మరో 167 మందికి కొత్తగా మంజూరు కావడంతో మొత్తం 5,571 మంది పింఛన్‌దారులకు నగదును అందజేశారు. కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



డోన్‌లో నూతన లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



బేతంచెర్ల: గోరుమాను కొండ గ్రామంలో వైఎస్సార్ పెన్షన్ కానుకను అందజేస్తున్న సర్పంచ్

సీఎం జగనన్నకు రుణపడి ఉంటాం



ఎరుకలి సులోచన

డోన్ టౌన్: బొప్పాయి పండ్ల వ్యాపారం చేసే తన భర్త ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడు. కేవలం 20 రోజుల వ్యవధిలోనే రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్ మంజూరు చేసింది. తన లాంటి ఎందరో అభాగ్యులకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న సీయం జగన్‌మోహన్‌రెడ్డికి ఆజన్మాంతం రుణపడి ఉంటామని ఎరుకలి సులోచన తెలిపింది.

కొత్త పింఛన్ల పంపిణీ

డోన్ రూరల్ : మండల పరిధిలోని కమలాపురం, కొత్రాయి, వెంకటనాయునిపల్లి , కొత్తకోట, మల్లెంపల్లి, ఓబులాపురం, చిన్నమల్కాపురం గ్రామాలలో ఆదివారం ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. చిన్నమల్కాపురంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామచంద్రుడు, జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్, నాయకులు బద్దల నాగరాజు, సర్పంచ్ దాస్, ఉప సర్పంచ్ రాజేశ్వరరెడ్డి, కమలాపురంలో వైఎస్సార్ సీపీ నాయకులు బుగ్గన జయచంద్రారెడ్డి, బొబ్బల శివరాంరెడ్డి, కొత్తకోట గ్రామంలో సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మల్లెంపల్లి గ్రామంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామచంద్రుడు, సర్పంచ్ గంగప్ప, వెంకటనాయుని పల్లి గ్రామంలో ఎంపీటీసీ జానకిరాం, రాంకుమార్‌యాదవ్, ఓబులాపురం గ్రామంలో సర్పంచ్ పద్మావతి, ఎంపీటీసీ సుధాకర్‌యాదవ్, రమణయాదవ్ తదితరులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కోవెలకుంట్ల: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ పద్మావతి ఆదివారం తెలిపారు. అభ్యర్థులు 7వ తరగతి పాసై 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల్లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులను ఈ నెల 10వ తేదీ లోపు స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

నూతన జోష్..!

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు



బేతంచెర్ల ఎంపీపీ బుగ్గన, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

కోవెలకుంట్ల: 2022 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2023 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కోవెలకుంట్ల, సంజామల, ఉయ్యాలవాడ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన అభిమానులు ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి స్వగృహానికి చేరుకుని పూలమాలలు, బోకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ కానాల కామేశ్వరమ్మ, ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి, మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, డాక్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్‌రామిరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణ రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నియోజక వర్గ అధ్యక్షుడు డాక్టర్ పేరా శ్రీధర్‌రెడ్డిని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్థానిక పోలీస్ సర్కిల్ పరిధిలోని కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల, రేవనూరు ఎస్ఐలు మౌలానీ, ప్రతాప్, రమేష్‌రెడ్డి, మహమ్మద్ రిజ్వాన్, ఏఎస్ఐలు, పోలీసు సిబ్బంది సీఐ నారాయణ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలో చిన్నారులు గ్రీటింగ్‌కార్డులు, చాక్లెట్లతో నూతన సంవత్సర వేడుకల సందడి చేశారు.

సంజామల మండలంలో..

సంజామల మండలంలో నూతన సంవత్సర వేడుకలు అంబరానంటాయి. మండలంలోని నొస్సం గ్రామంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్లికరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, సంజామలకు చెందిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్య ప్రకాష్‌రెడ్డి, ముక్కమల్లలో పార్టీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి పోచా శీలారెడ్డి, పేరుసోములలో మాజీ జెడ్పీటీసీ చిన్నబాబును ఆయా గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

అంబరాన్నంటిన వేడుకలు

బనగానపల్లెరూరల్: బనగానపల్లె మండలంలో 2023 నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. శనివారం అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలు ప్రారంభంకావడంతో యువకులు న్యూ ఇయర్ కేక్‌లను కట్ చేసి ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. మండలంలోని పలుకూరు గ్రామంలో రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, మండల కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి ఇళ్ల వద్దకు పలు గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు వచ్చి కేక్‌కట్ చేసి వారికి పూలమాలలు వేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రం బనగానపల్లె పట్టణంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోదరుడు, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి ఇంటి వద్దకు వచ్చి పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బండిబ్రహ్మానందరెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు అలాగే బనగానపల్లె జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కిశోర్‌కుమార్‌ను బనగానపల్లె సర్కిల్ సీఐ సుబ్బరాయుడుతో పాటు ఎస్ఐలు శంకర్‌నాయక్, రామిరెడ్డి, జగదీశ్వరరెడ్డి, రామాంజనేయరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్నాథ్‌రెడ్డి, కార్యదర్శి నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో సీనియర్,జూనియర్ న్యాయవాదులు జడ్జి కిశోర్‌కుమార్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

అవుకు: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో శనివారం అర్ధరాత్రి 2022 సంవత్సరానికి బై..బై..చెబుతూ 2023 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువకులు కేక్ కటింగ్‌లు చేసి సంబరాలు చేసుకున్నారు. అవుకు ఎంపీడీఓ అజాంఖాన్‌కు , ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డికి పలు గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామ సచివాలయాల సిబ్బంది కేక్ కటింగ్‌లు చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్యాపిలి: జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, ఎంపీపీ గోకుల్ లక్ష్మి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, నాయకులు రాజా నారాయణమూర్తి తదితరులకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారికి బొకేలు, పూలదండలతో సన్మానించారు. అలాగే ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్, తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, సీఐ శ్రీరాములు, ఎస్సై సీఎం రాకేశ్ తదితరులకు వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

బేతంచెర్ల: ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, లతో పాటు వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు మూర్తుజావలి, మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి, నాయకులు బాబుల్ రెడ్డి, చంద్రారెడ్డి, ఖాజాలకు రైతులు, కార్మికులు, పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ రంగస్వామి, కౌన్సిలర్ కోట్ల మధు, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మురళీ కృష్ణ, వైఎస్సార్ నాయకులు దస్తగిరి, మల్లిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీ సీఈఓ నాసర రెడ్డికి ఎంపీడీఓ వెంగన్న , ఈఓ ఆర్డీ వెంకట రంగ నాయకులు, కార్యాలయం సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లలో సీఐ ప్రియతం రెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులు, విద్యుత్ కార్యాలయంలో ఏడీ మధు సూధన్ రెడ్డికి పట్టణ ప్రజలు, ఆయా గ్రామాల రైతులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఏపీ ఐడీసీ చైర్‌పర్సన్ కర్రా దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు



ప్యాపిలిలో జెడ్పీటీసీ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తదితరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి కిశోర్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సీఐ సుబ్బరాయుడు

ముక్కోటి ఏకాదశికి ఆలయాలు ముస్తాబు



డోన్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేసిన దృశ్యం

డోన్ టౌన్/బనగానపల్లె: కలియుగ దైవమైన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాలు ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్తాబయ్యాయి. భక్తులకు ఉత్తర ద్వార దర్శన భాగ్యం కల్పించేందుకు ఆలయ ధర్మకర్తలు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని శ్రీగోదాదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు మండల పరిధిలోని ఆవులదొడ్డి గ్రామ సమీపంలోని కొండల్లో వెలసిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాయం వద్ద సోమవారం జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ఆలయ ప్రాంగణాలను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక ఏర్పాటు చేశారు. దేవాలయం ఆవరణలో రంగు రంగుల విద్యుత్ దీపాలు, తోరణాలతో అలంకరించారు. డోన్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాట్లను ఆలయ ధర్మకర్తలు పాతకం సుబ్బారావు, రజనీకుమారి, శ్రీనివాసులు ఆవులదొడ్డి దేవాలయం దర్మకర్త న్యాయవాది ఆలా మోహన్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు. బనగానపల్లె మండలం భానుముక్కలలో వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. స్వామివారిని ఉత్తర ద్వారం వైపు నుంచి భక్తులు దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

రసవత్తరంగా రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ

బేతంచెర్ల : మండల పరిధిలోని మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన రాష్ట్రస్థాయి పాలపండ్ల బండలాగుడు, జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు రసవత్తరంగా సాగాయి. దాతల సహకారంతో నిర్వహించిన బండలాగుడు పోటీలను ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఆలయ ఈఓ పాండు రంగారెడ్డి, చైర్మన్ సీతారామ చంద్రుడు ప్రారంభించారు. అలాగే ఆలయంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యులు మూర్తుజావలి, మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు రుద్రవరం నారాయణ, పాలక మండలి సభ్యులు కృష్ణారెడ్డి, లక్ష్మణ్ నాయుడు, తిమ్మారెడ్డి, ఆకుల రామ సుబ్బమ్మ, ఆర్ఎస్ రంగాపురం సర్పంచ్ గుమ్మగాల రాజు, ఎంపీటీసీ నాగ శేషు, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, యాదగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చల్లాకు ఘన నివాళి

- విగ్రహావిష్కరణ చేసిన కుటుంబ సభ్యులు



చల్లా సమాధికి పూజలు నిర్వహిస్తున్న సతీమణి చల్లా శ్రీదేవి, కుమారుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

అవుకు: దివంగత నేత చల్లా రామకృష్ణా రెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా చల్లా కుటుంబ సభ్యులు, అవుకు మండల చల్లా అభిమానులు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. 2021 జనవరి 1వ తేదీన ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణా రెడ్డి అనారోగ్యంతో అకాల మరణం చెందారు. అవుకు పట్టణ సమీపంలోని తాడిపత్రి రహదారిలో ఆయన ఎంతో ఇష్టంగా నిర్మించుకున్న చల్లా ఫామ్ హౌస్‌లోనే సమాధి చేశారు. చల్లా వర్ధంతి సందర్భంగా సతీమణి చల్లా శ్రీదేవి, పెద్ద కుమారుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, కుమార్తె పృథ్వీ రెడ్డిల చేతులమీదుగా చల్లా విగ్రహ ఆవిష్కరణ చేశారు. ముందుగా చల్లా సోదరులు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి, అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, అవుకు సొసైటీ అధ్యక్షుడు చల్లా విజయభాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చల్లా అమర్‌నాథ్ రెడ్డి ఇతర కుటుంబ సభ్యులతో కలిసి చల్లా సమాధికి పూజలు నిర్వహించారు. అలాగే ఫామ్‌హౌస్‌లోని చల్లా భగీరథ్ రెడ్డి సమాధికి పూలమాలను వేసి నివాళులర్పించారు. అనంతరం రైతుసంఘం నాయకులు, అవుకు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు చల్లా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వై.శరణ్ కుమార్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీచైర్మన్‌కు శుభాకాంక్షల వెల్లువ



జెడ్పీచైర్మన్ స్వీట్ తినిపిస్తున్న వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు

కొలిమిగుండ్ల: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం కొలిమిగుండ్లలో జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, సీసీ అశ్వినికుమార్ కొలిమిగుండ్లకు చేరుకొని జెడ్పీచైర్మన్‌కు శాలువ కప్పి బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. కొలిమిగుండ్లకు చెందిన పేరం బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను జెడ్పీచైర్మన్ కట్ చేశారు. కల్వటాలకు చెందిన నేత శ్రీకాంత్‌రెడ్డి తయారు చేయించిన న్యూఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. చింతలాయిపల్లెలో రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ అంబటి రామసులోచన, వైఎస్ ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి సోదరుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా న్యూఇయర్ వేడుకలు జరుపుకున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బొమ్మలసత్రం: రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక నంద్యాల సర్వజన ఆసుపత్రిలో అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహులు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ హాజరయ్యారు.

ఎంపీటీసీ సభ్యుడికి గ్రామస్తుల సన్మానం



ఎంపీటీసీని సన్మానిస్తున్న గ్రామస్తులు

డోన్ రూరల్ : మండల పరిధిలోని కొచ్చెర్వు గ్రామంలో అభివృద్ధి పనులు చేయిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణను ఆదివారం గ్రామస్తులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కె.పి.రాజ్, దానమయ్య, మద్దిలేటి పాల్గొన్నారు.

చురుగ్గా మారెమ్మ గుడి పునర్నిర్మాణం

బనగానపల్లెరూరల్: మండలంలోని జ్వాలాపురం గ్రామంలో గ్రామ పెద్దలు, ప్రజల ఆధ్వర్యంలో పురాతన మారెమ్మగుడి పునర్ నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. గుడి శిథిలావస్థకు చేరడంతో విరాళాల ద్వారా సుమారు రూ.16 లక్షలు వెచ్చించి గుడి పునర్ నిర్మాణ పనులు చేపట్టారు.